W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
4-10-2025





04

## పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు.



07

## జాతరకు తరలివచ్చిన జనం

### కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు

దసరా సందర్భంగా ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం జాతర ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయం సాగే ఈ జాతర కు జనం తరలివస్తున్నారు. రెండోవ రోజు శుక్రవారం అమ్మవారిని దర్శనానికి జనం క్యూ కట్టారు. ఆలయ వద్ద వాహన పూజకు విశేష ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు వాహనలకు పూజ చేయించుకోవటానికి అధికంగా పోటీలు పడ్డారు.




08

## బీసీలకు స్థానిక పాలనలో చరిత్రాత్మక అవకాశాలు

- జడ్పీ, ఎంపీపీ, ఎంపీటీసీలలో బీసీ ప్రాతినిధ్యం 42% పెరుగుదల
- కొత్త రిజర్వేషన్లతో 2019తో పోలిస్తే 20% అదనపు సీట్లు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, బీసీ (వెనుకబడిన తరగతులు) సమాజానికి అత్యంత ప్రతిష్టాత్మక అవకాశాలు ఏర్పడుతున్నాయి. కొత్త డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు దశలోకి వెళ్లాయి.



ఖమ్మం, మహా

06

# ఎలక్షన్ వేడి

## టికెట్ల కోసం నేతల పరుగులు

- ఎన్నికల సన్నాహాల్లో అధికారుల
- జడ్పీ పీఠంపై ఆశావహుల కన్ను
- వార్డుల వారీగా హెూరాహెూరీ పోటీ సూచనలు

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడ టంతో పల్లెల్లో రాజకీయ చర్చలు పెరిగిపోతు న్నాయి. ఎవరు పోటీ చేస్తారు, ఎవరికి టికెట్ లభిస్తుంది, ఎవరు గెలిచే అవకాశం ఉంది అన్నది ప్రస్తుతం గ్రామ స్థాయి చర్చల్లో ప్రధానాంశంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అధికార యంత్రాంగం సన్నాహకాల్లో నిమగ్నమై ఉండగా, రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో అభ్యర్థుల కసరత్తులు వేగం అందుకున్నాయి. ప్రజలు ఎవరిని ఎంపిక చేస్తారో అన్న ఆసక్తి రోజురోజు కూ పెరుగుతోంది.

### కొత్తగూడెంలో హెూరాహెూరీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 233 ఎంపీటీసీ స్థానాలు, 471 గ్రామ పంచాయతీల్లో 4168 వార్డులు ఉన్నాయి. జడ్పీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో పోలింగ్ జరగనుంది. మొదటి విడతలో 159 గ్రామాలు, రెండో విడతలో 156 గ్రామాలు, మూడో విడతలో 156 గ్రామాలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రతి దశలోనూ అభ్యర్థులు సొంత బలగాలను కదిలించేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.




05

## ఒక్క ఓటు ఉన్నోళ్ళకి రిజర్వేషన్..?

- ధర్మతండాలో బీసీ రిజర్వేషన్ మార్చండి
- తండా వాసులు ప్రభుత్వాధికారులకు వినతి

కూసుమంచి మండలం ధర్మ తండా గ్రామపంచాయతీలో బీసీ సర్పంచ్ రిజర్వేషన్లపై స్థానిక తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ధర్మ తండా పెద్దలు, యువకులు, మహిళలు అత్యవసరంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు..



07

## కొత్తగూడెంకు కేంద్రీయ విద్యాలయం

### ఫలించిన ఎంపీ రఘురాం రెడ్డి కృషి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన డిఎస్పి రవీందర్



**మణుగూరు, మహా:** విజయదశమి సందర్భంగా మణుగూరు సబ్ డివిజన్లోని పోలీస్ శాఖ గురువారం భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజలు నిర్వహించింది. దసరా పర్వదినం సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం పోలీస్ స్టేషన్లలో అధికారులు, సిబ్బంది ఆయుధ పూజల్లో నిమగ్నమయ్యారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి డిఎస్పి రవీందర్ రెడ్డి స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖకు ఆయుధాలు ప్రాణస్నేహితుల వంటివని, సమాజ శాంతి భద్రతల కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రజా సేవలో నిమగ్నమయ్యే సమయంలో వీటి ప్రాముఖ్యత మరువలేనిదని, దసరా పర్వదినాన ఆయుధ పూజలు నిర్వహించడం ఒక పవిత్ర సంప్రదాయమని పేర్కొన్నారు. సి.ఐలు, నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.ఐలు, వివిఎస్ ఎన్ రావు, సురేష్, నగేష్, కానిస్టేబుళ్లు, హెూం గార్డులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు



**ఖమ్మం, మహా:** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్) కుమారస్వామి, మహేష్, సుశీల్ సింగ్ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 108 వాహనంలోనే ఆడశిశువు జననం



**ఖమ్మం, మహా:** డోర్నకల్ పట్టణానికి చెందిన ఆశ అనే మహిళకు గురువారం రాత్రి పురిటినొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సిబ్బంది ఆమెను ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో పొన్నెకల్లు గ్రామం వద్ద ప్రసవం ప్రారంభమైంది. ఈ సమయంలో 108 ఈఎంటి షమీనా చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా ఆడశిశువుకు జన్మనివ్వించారు. అనంతరం తల్లి–బిడ్డలను డోర్నకల్ పిహెచ్సీకి తరలించారు. ఈ క్రమంలో పైలెట్ సైదులు, ఈఎంటి షమీనా సేవలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో పదికి పైగా ప్రసవాలు జరిపిన అనుభవం షమీనా ఉందని అధికారులు తెలిపారు.

## శంకుస్థాపన దిమ్మె కూలి ఉపాధ్యాయుడు మృతి



**కల్లూరు, మహా:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ (48) గురువారం రాత్రి బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందర వీక్షిస్తుండగా, ఊరేగింపులో పాల్గొన్న ట్రాక్టర్ రివర్స్ తీసే సమయంలో సీసీ రోడ్డు శంకుస్థాపన దిమ్మె విరిగి ఆయనపై పడింది. తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్‌ను స్థానికులు తక్షణమే ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు. ప్రస్తుతం ఆయన డిప్యూటేషన్‌పై కప్పల బంధం గర్ల్స్ హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

# దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి మంత్రి పొంగులేటి నివాళులు





**కూసుమంచి, మహా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరం. కొన్ని దశాబ్దాల పాటు ఉమ్మడి నల్లగొండ రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం ఎంతో విషాదకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజా సేవల పట్ల ఆయన చూపిన అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుంది. రాజకీయాల్లో విశిష్టమైన స్థానం సంపాదించుకుని, ప్రజలతో మమేకమై, కష్టసుఖాలలో తోడుగా నిలిచిన ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం వాళ్ల కుటుంబానికే కాదు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఇది ఒక తీరని లోటు....ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాలను, ఎత్తిన కాంగ్రెస్ జెండాను ఏనాడూ దించలేదు. నమ్ముకున్న కార్యకర్తలు, ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలను అందిస్తూ అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి లీడర్ ని కోల్పోయింది. దాని మంత్రి విచారం వ్యక్తం చేశారు.. మనిషికి జనన మరణాలు సహజం. కానీ ఆ మరణానికి ఓ సార్ధకత ఉండాలి. ప్రజా ప్రతినిధిగా, నాయకునిగా దామోదర్ రెడ్డి గారు పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు.



## రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మహా:** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దామోదర్ రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందగా శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో పార్థివ దేహానికి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దామోదర్ రెడ్డి మరణం అత్యంత భాదాకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల శ్రేయస్సుకోసం అహర్నిశలు కృషి చేస్తూ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**మణుగూరు, మహా :** మణుగూరు వాసవీ క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మునిసిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ఏరియాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగసేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్యామ్, అంజలి, ప్రముఖ వ్యాపారి దోసపాటి నాగేశ్వరరావు, కడవెండి విశ్వనాధ గుప్తా, బండారు నర్సింహారావు, వందనపు వాసు, కత్తి రాము, చిత్తలూరి రమేశ్ బాబు, దర్శి మధుపాల్గొన్నారు.

## అమ్మమ్మను హత్య చేసిన మనవడు

**ఎర్రుపాలెం,మహా:** ఎర్రుపాలెం -ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో ఒక దారుణమైన కుటుంబ హత్య ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన శాఖమూరి పద్మ (60) తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో, తన మనవడు శాఖమూరి చీరాల సాయి గంజాయి మత్తులో ఆమెను హత్య చేసినట్లు సమాచారం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఘటనా స్థలంపై సమగ్ర విచారణ ప్రారంభించారు. ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం, సాయి గంజాయి మత్తులో ఈ హతకాండుకు పాల్పడ్డాడు. గ్రామస్థులు తెలిపారు, సాయి గతంలో కూడా ఆగ్రహాలు, అస్వస్థతలతో సమస్యలు సృష్టించేవాడని. గ్రామంలో కొంతమంది యువకులు గంజాయిని విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికులు పోలీసులపై నిష్పక్షపాత చర్యలు తీసుకుని, ఇలాంటి అభ్యాసాలను కట్టుదిట్టంగా నియంత్రించాలని కోరుతున్నారు. ఈ హత్య ఘటనతో సకినవీడు గ్రామం శాంతి భంగం ఎదుర్కొంటూ, గ్రామస్థులలో తీవ్ర ఆందోళన నెలకొంది. పోలీసులు ప్రాథమికంగా సాయి ను అదుపులోకి తీసుకొని, తదుపరి విచారణకు సిద్ధమవుతున్నారు. ఇరు పక్షాల కుటుంబ సభ్యులు మరియు గ్రామవాసులు ఈ ఘటనపై తీవ్ర చింత వ్యక్తం చేస్తున్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# గాంధీ జయంతి వేళ... పడగ విప్పిన బెల్ట్

## బెల్ట్ షాపులపై నిఘా కరువు... వైన్స్ షాపులు బంద్... బెల్ట్ జోరు

**నేలకొండపల్లి, మహా:** ఈసారి గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు రావడంతో బెల్ట్ షాపులపై ఆసక్తికర చర్చ కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా ఉన్న పల్లెల్లో, గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలుస్తున్నాయి. మద్యం షాపులు బంద్ చేయాలనే నిబంధన ఉండడంతో ఈ బెల్టు షాపుల షాపులలో గాంధీ జయంతి రోజు మద్యం అమ్మకాలను నియంత్రించలేకపోయారు అనే చర్చ జరుగుతోంది. దసరా పండుగ అంటేనే చుక్క మొక్కకు పెట్టింది పేరు. అలాంటి దసరా పండుగ గాంధీ జయంతి రోజు గాంధీ జయంతి మందు బాబులకు తిప్పలు వచ్చి పడింది. కానీ ఆ లోటును పూర్తి చేయడానికి బెల్ట్ షాపుల నిర్వాహకులు సర్వం సిద్ధం చేసుకున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా మద్యం షాపులు బంధు ఉండడం బెల్ట్ షాపుల నిర్వాహకులకు ఇష్టాలను సారంగా మద్యం అమ్మిన నిర్వాహకులు . బెల్టు షాపుల నిర్వాహకులు ముందుగానే దగ్గరలోని వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి తీసుకెళు న్నారు. సాధారణంగా బెల్ట్ షాపుల్లో పేర్లతో పాటు తక్కువ ధర కలిగిన మందు అందుబాటులో ఉంటుంది కానీ ఈ దసరా సందర్భంగా నిర్వాహకులు అన్ని రకాల మద్యాన్ని బెల్ట్ షాపుల్లో అందుబాటులో ఉంచేలా కొనుగోలు చేస్తున్నారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి.



### రెట్టింపు గిరాకీ

నెలకొండపల్లి మండలం వ్యాప్తం బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పులకొస్తున్నాయి. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. సాధారణంగా పల్లెల్లో బెల్ట్ షాపుల్లో మధ్యానికి గిరాకీ ఎక్కువగానే ఉంటుంది. దసరా, సంక్రాంతి లాంటి పండుగలు వస్తే విక్రయాలు మరింత ఎక్కువగా సాగుతుంటాయి. ఈ దసరా నాడు గాంధీ జయంతి సందర్భంగా వైన్స్ షాపులు బంధు ఉండడంతో బెల్ట్ షాపుల లో మధ్య సమ్మకాలు జోరుగా సాగినట్లు చర్చించుకుంటున్నారు. ఈసారి దసరా పండుగ , గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. అయినప్పటికీ గ్రామాల లో మద్యం విచ్చలవిడిగా జరిగాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే.



## అంగరంగ వైభవంగా దసరా సంబురాలు

**నేలకొండపల్లి, మహా :** మండల కేంద్రంలో దసరా సంబరాలు గురు, శు క్రవారాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం, భక్తరామదాసు ధ్యాన మందిరం, శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయాల నుంచి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా ప్రదర్శన నిర్వహించారు. కోలాటాలు, నృత్యాలు, డప్పు వాయిద్యాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. జమ్మి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవం ను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వల్లాల రాధాకృష్ణ. రాయపూడి నవీన్. . బొడ్డు బొందయ్య, మైశా శంకర్, కడియాల నరేష్, వివిధ దేవాలయాల 'చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో వ్యక్తికి తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి, మహా :** విద్యుత్ షాక్ తో వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ ధన సింగ్ రహదారి వెంట చెట్టు కొమ్మలు కొస్తుండుగా...విద్యుత్ వైర్ తెగింది. వైర్ ను విద్యుత్ తీగలకు లైన్ కలుపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## టీటీడీకి 30 లక్షల విరాళం



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గుర్రం వెంకటేశ్వర్లు టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ అంకిత్ భక్తిశ్రద్ధలతో గొప్ప సేవా కార్యక్రమానికి చేయూతనిచ్చారు. గురువారం ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామివారి సేవలో భాగంగా 'శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.30 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో, టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు చెక్కును అంకిత్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాయుడు, అంకిత్ సత్కార్యాన్ని అభినందించారు. భక్తుల కోసం టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో ఇలాంటి విరాళాలు ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు.

## కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా రఘురాం రెడ్డికి రెండోసారి అవకాశం



**ఖమ్మం, మహా:** కమ్యూనికేషన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి వరుసగా రెండోసారి అవకాశం దక్కింది. డాక్టర్ నిషికాంత్ దూబే చైర్మన్ గా ఉన్న కమిటీలో తొలి ఏడాదిని ఇటీవల పూర్తి చేసుకోగా.. తాజాగా రెండోసారి కూడా అవకాశం లభించింది. తద్వారా మరో ఏడాదిపాటు ఈ హోదాలో కొనసాగనున్నారు. 20 మంది పార్లమెంట్ సభ్యులు, పదిమంది రాజ్యసభ సభ్యులతో ఏర్పడే ఈ కమిటీలో.. గతంలో మన ఎంపీ చూపిన చొరవ, తనదైన శైలిలో ఇచ్చిన సలహాలు, సూచనలతో ప్రత్యేకత చాటుకున్నారు. ప్రతిష్టాత్మక కమిటీలో మరో మారు అవకాశం లభించడం పట్ల.. కాంగ్రెస్ శ్రేణులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యనగర్‌లో క్షుద్ర పూజల కలకలం



**ఖమ్మం, మహా:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో పండుగ రోజున క్షుద్రపూజలు జరగడం స్థానికుల్లో భయాందోళనలకు కారణమైంది. వివరాల్లోకి వెళ్తే ఓ చెట్టుకు అత్తి యాదమ్మ, కొక్కు రాజు, కొక్కు రోనక్, రిత్విక్, దండి దీపక్, అత్తి సురేష్, రామిని ఉదయ్ రెడ్డి, దండి దినేష్, రామిశెట్టి బన్నీల ఫొటోలు ఉంచి వాటితో పాటు నిమ్మకాయలు, దిష్టి బొమ్మలు, పసుపు, కుంకుమలు పెట్టి క్షుద్రపూజలు నిర్వహించారు. ఈ దృశ్యం చూసిన కాలనీవాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే ఫొటోలలో ఉన్న వారికి సమాచారం అందించడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షుద్రపూజల వెనుక ఉన్న వ్యక్తులపై దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వారినే జడ్పిటిసి అభ్యర్థిగా ఎంపిక చేయాలి



**జూలూరుపాడు, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు జడ్పిటిసి అభ్యర్థిని యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వారినే ఎంపిక చేయాలని యాదవ్ సంఘం మండల నాయకుడు గోసు రామారావు యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గంలో ఐదు జడ్పిటిసిలకు ఖరారైన రిజర్వేషన్ల ప్రకారం జూలూరుపాడు, కారేపల్లి రెండు స్థానాలు బీసీలకు కేటాయించటం జరిగిందని తెలిపారు. కానీ బీసీలలో ఇతర సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చినంతగా యాదవ్ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు ప్రాధాన్యతను ఇవ్వడం లేదని అన్నారు. జూలూరుపాడు మండలంలో ఎనిమిది గ్రామాలలో, సుమారు ఆరు వేల పైచిలుకు ఓట్లు కలిగి, పదివేల జనాభా ఉండి మండలంలో గెలుపోవటములను శాసించగలిగే స్థాయిలో ఉన్నప్పటికీ పార్టీలు యాదవులకు సముచిత స్థానం కల్పించకపోవడం బాధాకరమన్నారు.

మహా పత్రిక

ANN తెలుగు

# కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం



**మణుగూరు, మహా :** సామాజిక సేవలో భాగంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం అందించారు. బావికూనవరం ప్రాంతానికి చెందిన వనచర్ల శ్రీనివాస్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, టిఫిన్ బండి నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. వైద్య ఖర్చులు అధికమై కుటుంబ పోషణ భారమైపోవడంతో విషయం తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సహాయక హస్తం చాపింది. సంస్థ అధ్యక్షులు నవనీత్, సుధీర్ ఆధ్వర్యంలో రూ.16 వేల నగదు సహాయంతో పాటు, ఆయన కూతురు హనీషా చదువుకోసం ఒక సైకిల్ను అందజేశారు. ఈ సహాయాన్ని టీవీజేపీ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ససపా భరత్, అమూల్ శ్రీనివాస్, ఇల్లా కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి



**ఖమ్మం, మహా:** మ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు.సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు-వాగులు-కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు.

# పండుగ పూట విషాదం...!



**బూర్గంపాడు మహా:** విజయదశమి పండగ పూట బూర్గంపాడు అంబేద్కర్ కాలనీలో విషాదం నెలకొంది... ఆనందోత్సవాలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్న కాలనీవాసులు భక్తులు బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు ట్రాక్టర్ లో తరలి వెళ్తుండగా... గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బతుకమ్మ ట్రాక్టర్ పల్టీ కొట్టింది.. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రమైన బూర్గంపాడు లోని అంబేద్కర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుని బతుకమ్మను గోదావరిలో నిమజ్జనం చేసేందుకు ట్రాక్టర్లు వెళుతుండగా.. గురువారం తెల్లవారుజా మున భద్రాచలం బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలి యని వాహనం ఢీ కొట్టింది.. ఈ క్రమంలో బతు కమ్మ ట్రాక్టర్ పల్టీ కొట్టింది. ట్రాక్ట ర్ లో ఉన్న తోకల వెంకటరమణ(58) అక్కడి కక్కడే మృ తి చెందాడు.

# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక



**ఖమ్మం, మహా:** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా కరుణ



**ఖమ్మం, మహా:** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 3మహా :** ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువు కట్ట వద్ద గురువారం ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ప్రమాదం కు గురైంది. ఖమ్మం కు చెందిన నాగరాజు అనే వ్యక్తి నేలకొండపల్లి నుంచి ఖమ్మం వైపు వెళ్తుండుగా...స్థానిక చెరువు కట్ట వద్ద కు రాగానే బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైయ్యాయి. అదే సమయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్.రాజేష్ ప్రమాదం ఘటన ను చూసి క్షతగాత్రుడు కు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పంపించారు.




# ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

**కొత్తగూడెం టౌన్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. మంచికంటి భవన్లో శుక్రవారం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రాజకీయ విధానానికి లోబడి ఎన్నికల ఎత్తుగడలు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించే విధంగా రాజకీయ కృషి ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం బి నర్సారెడ్డి, కారం పుల్లయ్య, కే.బ్రహ్మచారి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సై




**కొణిజర్ల, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు , దొండపాటి రమేష్ తెలిపారు. శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని దొండపాటి భవన్లో పాప కంటి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల సమితి అత్యవసర సమావేశంలో వీరు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో కమ్యూనిస్ట్ పార్టీ శ్రేణులు మండలంలో పార్టీ బలంగా ఉన్న గ్రామపం చాయతీల్లో, మండల ప్రాదేశిక నియోజక వర్గాలకు పోటీ పోటీ చేస్తామని అన్నారు. కొణిజర్ల మండల జడ్పిటిసి కి తప్పనిసరిగా పోటీ చేస్తామన్నారు. అన్ని స్థానాల్లో పోటీకి తమ పార్టీలో కూడా ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారని, సైదాంతిక క్రమశిక్షణ గల పార్టీగా నాయకత్వం నిర్ణయాలకు కట్టుబడి సరైన అభ్యర్థులను రంగంలోకి దింపుతామని తెలిపారు.

# ఫలించిన మాజీ ఎంపీ నామ కృషి

- రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు
- ప్రజల ఆశల సాకారం దిశగా మాజీ ఎంపీ నామ అడుగులు
- రాష్ట్రంలో మాజీ ఎంపీ నామకు పలువురి కృతజ్ఞతలు

ఖమ్మం, మహా: ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్‌సభలో అనేక సార్లు



పార్లమెంట్ లో రాష్ట్రానికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మంజూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు - యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో , వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో , జగిత్యాల జిల్లా - చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14 - ఆశావహ జిల్లాలు, 4 - ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలు, 5 - ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎమ్‌డీసీ, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది. ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కూసుమంచి మండలం వైభవంగా దసరా ఉత్సవాలు

కూసుమంచి, మహా: కూసుమంచి మండలంలో విజయదశమి పండుగ మహోత్సవాన్ని ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రసిద్ధి దేవాలయాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కూసుమంచిలోని శ్రీ గణపేశ్వరాలయంలో, జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, నాయకన్ గూడెంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, పెరికసింగారంలో నర్సింహా స్వామి దేవాలయంలో విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తులు తరలివచ్చి పూజలు చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.



కూసుమంచి మండలంలోని ఆయా దేవాలయాల్లో శమి పూజలను భక్తులు వైభవంగా జరుపుకున్నారు. కూసుమంచి, పాలేరు, నాయకన్ గూడెం, పెరికసింగారం, చేగొమ్మ, రాజుపేట తదితర గ్రామాల్లో జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆయా దేవాలయాల చైర్మన్లు ముద్రబోయిన నాగలక్ష్మి సత్యనారాయణ, అంబాల వెంకటలక్ష్మి లక్ష్మీనారాయణ, ఈవో జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా శమిపూజలు నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి సీతారామాంజ నేయచార్యులు, అప్పలాచార్యులు, జనార్ధనా చార్యులు, రాధాకృష్ణ చార్యులు, శ్రీమన్నారాయణ, స్వామినాథ్ జమ్మి చెట్టుకు పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శమిపూజలు నిర్వహించారు. తమ కోరికలను రాసి శమిచెట్టుకు సమర్పించారు. కోరికలను తీర్చాలని కోరుకున్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో

## కాంగ్రెస్ విజయం సాధించాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 3 మహా: స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన మోటాపురం ఎత్తిపోతల పథకం చైర్మన్ దండా హరిబాబు తన అనుచరులతో గురువారం మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం చేపపథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయదుందుభి మోగించాలని సూచించారు. నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, దండా పుల్లయ్య, ఎర్రబోయిన నర్సయ్య, నల్లాని మల్లికార్జునరావు,ట్టిన అభివృద్ధి సంక్షేమకొమ్మినేని పుల్లమ్మ, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్బాబు, కొచ్చేర్ల శ్రీనివాసరావు, వీరెల్లి నాగరాజు, దండా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల హక్కుల సంక్షేమం కోసం సిఐటియు పోరాటం

బూర్గంపహాడ్ మహా: భవన నిర్మాణ కార్మికుల హక్కుల, సంక్షేమం కోసం సిఐటియు పోరాటం చేస్తుందని సిఐటి యు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి అన్నారు. సారపాక సిఐటియు ఆఫీసులో జరిగిన సమా వేశంలో బ్రహ్మచారి మాట్లాడుతూ భవన నిర్మా ణ రంగం కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల పక్షాన సిఐటియు ఉందన్నారు.ఈ చట్టం ద్వా రా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు సం క్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పా త్ర సిఐటియు పోషిస్తుందని ఆయన అన్నా రు. తెలంగాణ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ దేశవ్యాప్తంగా పోరాటం ఫలితంగా సాధించుకో వడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సంద ర్భంగా గౌరవ సలహాదారులు బత్తుల వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 4న అశ్వరావు పేట మండలంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జరుగు తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మం డల కార్యదర్శి వై. అప్పారావు, అధ్యక్షులు ఎస్. శ్రీనివాసు, మల్ల య్య, వెంకన్న, భిక్కు, పండు, రమణయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఒక్క ఓటు ఉన్నోళ్ళకి రిజర్వేషన్..?

కూసుమంచి, మహా: కూసుమంచి మండలం ధర్మ తండా గ్రామపంచాయతీలో బీసీ సర్పంచ్ రిజర్వేషన్లపై స్థానిక తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం ధర్మ తండా పెద్దలు, యువకులు, మహిళలు అత్యవసరంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు.. తండాలో 500 జనాభా కలిగిన తండాలను, గూడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు ఒక్క ఓటు ఉన్న ఈ తండాలో అది కూడా స్థానికంగా లేకుండా వేరే ఊర్లో (కేశవపురం గ్రామ పంచాయతీ ) ఉన్నటువంటి బీసీ కులస్తులకు కేటాయించడంపై ధర్మ తండ గ్రామ ఓటర్లు తీవ్రంగా మండిపడ్డారు.. దీనికి తక్షణమే రిజర్వేషన్లు మార్చి లంబాడి బిడ్డకు ఎస్టీ రిజర్వేషన్లు కేటాయించాలని, లేనియెడల హైకోర్టు వెళ్ళి మా తండలో మా రిజర్వేషన్ వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. దీనిపై స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క , మ వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్లు బహిష్కరిస్తామని, తండావాసులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా వాసులు హాజరైయ్యారు.



# ఎలక్షన్ వేడి

## టికెట్ల కోసం నేతల పరుగులు




- ఎన్నికల సన్నాహాల్లో అధికారుల
- జడ్పీ పీఠంపై ఆశావహుల కన్ను
- వార్డుల వారీగా హెూరాహెూరీ పోటీ సూచనలు

**ఖమ్మం, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో పల్లెల్లో రాజకీయ చర్చలు పెరిగిపోతున్నాయి. ఎవరు పోటీ చేస్తారు, ఎవరికి టికెట్ లభిస్తుంది, ఎవరు గెలిచే అవకాశం ఉంది అన్నది ప్రస్తుతం గ్రామస్థాయి చర్చల్లో ప్రధానాంశంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అధికార యంత్రాంగం సన్నాహకాల్లో నిమగ్నమై ఉండగా, రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో అభ్యర్థుల కసరత్తులు వేగం అందుకున్నాయి. ప్రజలు ఎవరిని ఎంపిక చేస్తారో అన్న ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం రాష్ట్రవ్యాప్తంగా వేడెక్కుతోంది. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో షెడ్యూల్ ఖరారు కావడంతో అభ్యర్థుల సమీకరణలు, రాజకీయ కసరత్తులు ఆసక్తికరంగా మారాయి. ప్రతీ గ్రామం, ప్రతి వార్డులో ఎవరెవరు బరిలోకి దిగుతారో అన్న దానిపై ప్రజలలోనూ, నేతలలోనూ ఉత్కంఠ నెలకొంది.

### ఖమ్మం జిల్లాలో సమీకరణలు

ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాలు ఉండగా, 261 ఎంపీటీసీ స్థానాలు, 571 గ్రామ పంచాయతీల్లో 5214 వార్డులు ఉన్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. మొదటి విడతలో 183 గ్రామాలు, రెండో విడతలో 196 గ్రామాలు, మూడో విడతలో 192 గ్రామాలకు పోలింగ్ జరగనుంది. ప్రతి దశలోనూ హెూరాహెూరీ పోటీ తప్పదన్న అంచనాలు ఉన్నాయి.

### కొత్తగూడెం జిల్లాలో హెూరాహెూరీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 233 ఎంపీటీసీ స్థానాలు, 471 గ్రామ పంచాయతీల్లో 4168 వార్డులు ఉన్నాయి. జడ్పీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో పోలింగ్ జరగనుంది. మొదటి విడతలో 159 గ్రామాలు, రెండో విడతలో 156 గ్రామాలు, మూడో విడతలో 156 గ్రామాలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రతి దశలోనూ అభ్యర్థులు సొంత బలగాలను కదిలించేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.

### టికెట్ల కోసం తంతు

ఎవరు పోటీ చేస్తారనే దానిపై చర్చలు మొదలైనాయి. రిజర్వేషన్ల ప్రకటనతో ద్వితీయ శ్రేణి నాయకులు బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. గెలిచే అవకాశాలు ఉన్నవారికే టికెట్ ఇస్తామంటూ పార్టీల్లోనుంచి స్పష్టమైన సంకేతాలు రావడంతో ఆశావహులు పెద్ద నేతల దగ్గర తహతహలాడుతున్నారు. పార్టీ సీనియర్లు, ప్రభావశీల నేతలను ప్రసన్నం చేసుకోవడానికి లాబీలు జోరుగా సాగుతున్నాయి.

### కీలక స్థానాలపై పోటీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జడ్పీ చైర్మన్ పీఠం జనరల్‌కు కేటాయించడంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. మొత్తం 22 జడ్పీటీసీల్లో ఏడు బీసీలకు, నాలుగు జనరల్‌కు కేటాయించబడ్డాయి. భద్రాచలం, ములకలపల్లి, కరకగూడెం, జూలూరుపాడు, సుజాత్‌నగర్, ఇల్లెందు, చర్ల, ఆళ్లపల్లి, టేకులపల్లి, దుమ్ముగూడెం, గుండాల వంటి స్థానాల్లో అభ్యర్థుల మధ్య కసరత్తులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆశావహులు పార్టీ ప్రధాన నేతలతో చర్చలు జరుపుతూ తమ బలాలు, బలహీనతలను విశ్లేషిస్తున్నారు.

### ఖమ్మం: జెడ్పీ చైర్మన్ స్థానానికి మహిళా కోటా ప్రభావం...

ఖమ్మం జిల్లా జెడ్పీ (జిల్లా పరిషత్) చైర్మన్ పదవీ కోసం కొనసాగుతున్న రాజకీయ పోటీ గరిష్ఠ స్థాయికి చేరింది. ఈసారి మహిళా కోటా విధానం ప్రకారం చైర్మన్ మహిళగా ఉండాలి, కాబట్టి రాజకీయ వర్గాలు, ప్రాంతీయ నేతలు, అభ్యర్థులు అన్ని వ్యూహాలు, మద్దతులు సమకూర్చుతూ వివిధ రకాల మాదిరి కసరత్తులు చేస్తున్నారు. ముఖ్యంగా కొణిజర్ల, కూసుమంచి, తిరుమలయాపాలెం, సత్తుపల్లి మండలాల గెలిచిన అభ్రేడులు ఈ పోటీలో కీలకంగా మారారు. కొణిజర్ల మండలం పార్టీ మద్దతు, స్థానిక నాయకత్వం, గెలిచిన అభ్యర్థుల ప్రభావంతో జెడ్పీ చైర్మన్ పదవీపై కీలక పాత్ర పోషిస్తోంది. కూసుమంచి మండలం కూడా ఈ పోటీలో బలమైన స్థానం సంపాదించి, ఇంతకాలం పార్టీ లోగుట్టు, సమూహాలు కచ్చితమైన వ్యూహాలతో ముందుకు వెళ్లాయి. తిరుమలయాపాలెం, సత్తుపల్లి మండలాల అభ్యర్థులు కూడా తమ వర్గీయ ఆధిక్యతతో చైర్మన్ పదవీపై ప్రభావం చూపే స్థితిలో ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారవడంతో గ్రామాల్లో చర్చలు పెరిగిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పోటీదారుల జాబితా వెలువడటంతో మరింత ఉత్కంఠ నెలకొనడం ఖాయం. గ్రామీణ రాజకీయాలు మళ్లీ వేడెక్కబోతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### అధికారుల ఏర్పాట్లు...

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. సిబ్బందికి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున గ్రామాల్లో రాజకీయ ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. సర్వేలెన్స్ టీమ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు ప్రతి మండలంలో ఏర్పాటయ్యాయి.

# గాంధీజీ మార్గంలో నడిస్తేనే అవినీతి ఉండదు



**మణుగూరు, మహా :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని రాజుపేట, గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహాలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ దొరలపై అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన అవలంబించిన సత్యవ్రతం, నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం.. ఇవే బాపూజీ జీవన విధానమన్నారు. ఈ మార్గంలో నడిస్తేనే దేశంలో నేరాలు, అవినీతి, అరాచకాలు ఉండవని, గాంధీజీ చూపిన దారిలో మనమందరం నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అంగోత్ మంగీలాల్ సమన్వయకర్తగా వ్యవహరించాగా వేడుకలలో కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, కాలనీవాసులు, ఓబి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీధర్, నాగరాజు, లోకేష్, వెంకటేశ్వరరావు, ప్రశాంత్, శంకర్, ఎండి హబీబ్, అంగోత్ టాటా లాల్, చింతల కొమరయ్య, శ్రీను, రాము, సీతారామరాజు, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## గోద్రెజ్ పామాయిల్ పరిశ్రమ పూర్తి చేయాలి



**కొణిజర్ల , మహా:** మండల పరిధిలో అంజనా పురం లో ప్రైవేటు సెక్టార్ లో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వంద ఎకరాల పైగా సాగు భూములు రైతుల నుంచి సేకరించి మూడు సంవత్సరాల క్రితమే గోద్రెజ్ కంపెనీ కి అప్పగించి , పామాయిల్ పరిశ్రమ శంకుస్థాపన జరిగి రెండు సంవత్సరాల అవుతున్న పనులు పూర్తి కాలేదు అని సత్వరమే పరిశ్రమ రైతులకు అందుబాటులో కి తీసుకు రావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అన్నారు.శుక్రవారం రైతు సంఘం బృందం పామాయిల్ రైతులతో కలిసి అంజనా పురం వద్ద గోద్రెజ్ పామాయిల్ పరిశ్రమ కు కేటాయించిన భూములను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి పామాయిల్ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభం చేయుట వలన రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం సోసైటి డైరెక్టర్, పామాయిల్ రైతులు సంక్రాంతి నర్సయ్య,సంక్రాంతి పురుషోత్తం,కట్టా రాంబాబు, దుగ్గిన్ని అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి దేహశుద్ధి చేసిన వైనం





**నేలకొండపల్లి,మహా :** యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడు ను చితకబాది వెళ్లిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో శుక్రవారం ఓ టిఫిన్ సెంటర్ వద్ద పార్కింగ్ దగ్గర జరిగిన ఘర్షణ లో నేలకొండపల్లి కి చెందిన రమేష్ అనే యువకుడు ఓ యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు...కారు కు బైక్ అడ్డుగా ఉండటంతో ఇరువురు మధ్య ఘర్షణ జరిగింది. సదరు యువకుడు యువతి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. దీరతో కోపాద్రికులైన సదరు యువతి కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారు. బాధితుడును స్నేహితుడు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. యువకుడు పై దాడి ని స్థానికులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులకు... దాడి చేసిన వారికి మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సదరు క్షతగాత్రుడు రోడ్డు పై సృహా తప్పి పడిపోయాడు.

## కూసుమంచిలో భవాని స్వాములకు అన్నదానం



**కూసుమంచి, మహా:** కూసుమంచి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొందరు స్వాములు భవాని మాలధారణ తీసుకున్నారు. కోటయ్య, వెంకట్ నారాయణ (అయ్యప్ప) గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామంలో మంద నాగులు విజయమ్మ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భవాని స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు భవాని స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద నాగులు విజయమ్మ మంద మోహన్ రావు నళిని మంద ప్రసాద్ భవాని స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంకు కేంద్రీయ విద్యాలయం మంజూరు



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గతంలో పార్లమెంట్ లో చర్చించి మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. తాజాగా కేంద్రం స్పందించి విద్యాలయాన్ని మంజూరు చేసింది. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించగా అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఈ మేరకు ముందుకు రావాలని ఎంపీ కోరగా ఆయన చేసిన అభ్యర్థనలు ఫలించాయి. రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతరకు తరలివచ్చిన జనం

### కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు..జాతరలో ధరల మోత



**కారేపల్లి, మహా:** దసరా సందర్భంగా ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం జాతర ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయం సాగే ఈ జాతర కు జనం తరలివస్తున్నారు. రెండోవ రోజు శుక్రవారం అమ్మవారిని దర్శనానికి జనం క్యూ కట్టారు. ఆలయ వద్ద వాహన పూజకు విశేష ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు వాహనలకు పూజ చేయించుకోవటానికి అధికంగా పోటీలు పడ్డారు. వాహన పూజకు భక్తులు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో దేవదాయశాఖ దానికి అనుగుణంగా ఏర్పాట్లను చేసింది. వాహన పూజకు ప్రత్యేకంగా అర్చకులను నియమించారు. జాతరలో ఏర్పాటు చేసిన వినోద సాధనాల్కైన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటిలో విహరిస్తూ యువత కేరింతలు కొట్టారు. జాతరలో బూరల హెూరు, యువత ఈలల శబ్దంతో జాతర ప్రాంగణం సందండిగా మారింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రస్తూ వాహనాలను పోలంపల్లి క్రాస్ రోడ్‌లోని కోటమైసమ్మ తల్లి ఆర్చి వద్దనే వాహనాలను నిలిపి వేస్తున్నారు. అక్కడి నుండి భక్తులు నడకనే రావాలని కోరుతున్నారు. జాతరలో ఆవాంచనీయ ఘటనలు జరగకుండా 24 గంటలకు ప్రత్యేక పోలీసు బంధోబస్తు నిర్వహిస్తున్నట్లు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బ్కెరు గోపిలు తెలిపారు. జాతరలో అనుమానిత వ్యక్తుల సమాచారంను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జాతరలో వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరం వైద్య సేవలందిస్తుంది.

### కోటమైసమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే

**దసరా జాతర సందర్భంగా కోటమైసమ్మ తల్లిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ,ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్, ఇల్లందు మాజీ మున్సిపాల్ చ్కెర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు కుటుంబ సభ్యులతో కలిసి కోటమైసమ్మ ఆమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఆధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం ఫలికారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కల్గకుండా ఆలయ చ్కెర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు దగ్గరుండి జాతరను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహిస్తున్నారు.**

### జాతరలో ధరల మోత

**కోటమైసమ్మ తల్లి జాతరలో విపరీతమైన ధరల తో భక్తులు విస్మయం చెందారు. కొబ్బరికాయ ధర రూ.60, బంగు పేలాలు రూ.50, వాహన పూజ వస్తువుల ధర రూ.400 ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టెండర్ సమయంలో ధరల నియంత్రణపై ఎలాంటిఅంక్షలు లేక పోవటంతో పాటదారులు ఇష్టం వచ్చినట్లు ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. వినోధ సాధనాల్కైన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటి ధరలు నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు పెంచేస్తున్నారు. రేండేళ్లక్రితం రూ.60 ఉన్న వీటి ధరలు గతేడాది. రూ.80, ఈ ఏడాది ఏకంగా రూ.100 పెంచారు. దీంతో ఇంటిల్లిపాది వినోదానికి దూరం అవుతున్నారు. కేవలం యువకులు, పిల్లలు మాత్రమే వాటిలో విహరిస్తున్నారు.**

## సింగరేణి ఆస్పత్రిలో క్లీన్ అండ్ గ్రీన్

**కొత్తగూడెం టౌన్, మహా:** కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సూచనల మేరకు ఈనెల 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే "స్పెషల్ క్యాంపెయిన్ 5.%వా%" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ జిఎం(ఐ అండ్ పిఎం) ఎం.శ్రీహరి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా శుభ్రత స్పెషల్ క్యాంపెయిన్ నెలరోజుల పాటు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత స్థల సృష్టి సుందరీకరణ వ్యర్థాల తొలగించాలని ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలని సింగరేణి ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఎసిఎంఓ ఎం.ఉష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పరిశుభ్రత సుందరీకరణ వ్యర్థాల నిర్వహణ వంటి చర్యల వల్ల రోగులకు మెరుగైన ఆరోగ్య వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల భాగస్వామ్యం ఈ ప్రచారం విజయానికి మూలం అవుతుందని తెలిపారు.






ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం(ఎఐటియుసి)బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి, ప్రాథినిధ్య సంఘం(ఐఎన్ టి యు సి) వైస్ ప్రెసిడెంట్ పితాంబరరావు, ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# తమిళనాడు జెన్‌కోకు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

- 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం
- నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు
- సింగరేణి సీఎండీ బలరామ్‌తో తమిళనాడు జెన్‌కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతుంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు స్థానిక పాలనలో చరిత్రాత్మక అవకాశాలు

**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, బీసీ (వెనుకబడిన తరగతులు) సమాజానికి అత్యంత ప్రతిష్టాత్మక అవకాశాలు ఏర్పడుతున్నాయి. కొత్త డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు దశలోకి వెళ్లాయి. జడ్పీ (జిల్లా పరిషత్), ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షులు), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం), ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం), గ్రామ పంచాయతీలలో బీసీలకు కేటాయించాల్సిన సీట్లు తొలిసారి పూర్తి స్థాయిలో లెక్కించబడ్డాయిలి. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, బీసీల రిజర్వేషన్ల పరంగా రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. కొత్త డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీపీవోలు ప్రతి జిల్లాలో బీసీలకు కేటాయించాల్సిన స్థానాలను ఖచ్చితంగా లెక్కిస్తున్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిషత్తులు, 12,760 గ్రామ పంచాయతీలలో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతోంది. ఇందులో 565 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల్లో 237 స్థానాలు, 5,765 ఎంపీటీసీ స్థానాల్లో 2,421 సీట్లు, 12,760 గ్రామ పంచాయతీలలో 5,359 స్థానాలు బీసీలకు కేటాయించబడ్డాయి. కొత్త రిజర్వేషన్లతో 2019 ఎన్నికలతో పోలిస్తే 20 శాతం అదనపు అవకాశాలు సృష్టించబడ్డాయి. గతంలో 2019లో రాష్ట్రంలోని 12,750 గ్రామ పంచాయతీలలో బీసీలకు కేవలం 2,345 స్థానాలు మాత్రమే కేటాయించబడ్డాయి. 32 జడ్పీలలో 6 స్థానాలు మాత్రమే బీసీలకు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయి. కానీ ఇప్పుడు 13 జడ్పీలలో 7 అదనపు స్థానాలు బీసీలకు కేటాయించబడ్డాయి. 2011 సెన్సస్ ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కొనసాగుతున్నప్పటికీ, బీసీల ప్రాతినిధ్యం ఈసారి 42 శాతం వరకు పెరుగుతోంది. గత ప్రభుత్వం 2018లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతం వరకు తగ్గించగా, ప్రస్తుత ప్రభుత్వం తిరిగి పెంపును అమలు చేసింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలోని బీసీ జనాభా 56.33 శాతంగా ఉంది.ఏజెన్సీ ఏరియాల్లో ఎస్టీలకు 50 శాతం స్థానాలు కేటాయిస్తారు. 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న జీర్పీ ప్రాంతాల్లో సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ స్థానాలు వారికే కేటాయించబడతాయి. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (2018) ప్రకారం, అన్ని స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రిజర్వేషన్లు ఖరారు చేయవచ్చు. జడ్పీల రిజర్వేషన్ ఖరారు చేయడం పంచాయతీరాజ్, ఆర్డీ డైరెక్టర్ బాధ్యత. జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు కలెక్టర్లు నిర్ణయిస్తారు. సర్పంచ్, వార్డుల రిజర్వేషన్లు ఆర్డీఓలు, ఎంపీడీవోలు ఖరారు చేస్తారు. మిగిలిన సీట్లు జనరల్ కేటగిరీకి కేటాయించబడతాయి. ప్రధాన పంచాయ తీరాజ్ అధికారులు, స్థానిక ఎన్నికల కసరత్తు సమయంలో, బీసీల ప్రాతినిధ్యం పెరుగుదలను ప్రత్యేక దృష్టితో పర్యవేక్షిస్తున్నారు. కొత్త రిజర్వేషన్లతో బీసీలు స్థానిక పాలనలో మరింత శక్తివంతంగా, సమాన హక్కులతో పాల్గొని, ప్రజాస్వామ్య ప్రక్రియలో అసలు ప్రతినిధులుగా మారే అవకాశం పొందుతున్నారు.

# గేటుకారేపల్లి ఆలయ మార్గానికి విద్యుత్‌కు వితరణ



**కారేపల్లి, మహా :** సింగరేణి మండలం, గేటు కారేపల్లి లోని ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ మార్గానికి మంద అప్పారావు విద్యుత్ స్తంభాలు, వీది లైట్లు వితరణ చేశారు. శివాలయం గ్రామానికి కిలోమీటర్ దూరం ఉండి భక్తులు రాత్రి సమయంలో ఆలయానికి వెళ్లటానికి ఇబ్బందులు పడుతున్నారు. కార్తీక మాసం, శివరాత్రి, ఇతర పర్వదిన సమయంలో వందలాది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. శివాలయ మార్గం చీకటి గా ఉండి విష పురుగుల కాట్లకు భక్తులు గురి అవుతున్నారు. దీనిని దృష్టి ఉంచుకోని గేటుకారేపల్లికి చెందిన రైతు మంద అప్పారావు సుమారు రూ.2 లక్షల వ్యయంతో 18 విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయించారు. ఈ విద్యుత్ లైనుకు విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా ప్రారంభించటంతో శుక్రవారం గ్రామస్తుల వీధి లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాలు, లైట్లకు వితరణ చేసిన మంద అప్పారావును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత మంద అప్పారావు, గ్రామ పెద్దలు సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, సాయిన్ని తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు మాజీ సర్పంచ్ స్రవంతి రాజీనామా



**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీకి సింగరేణి మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి రాజీనామా చేశారు. దీనికి సంబంధించి ఆమె ప్రకటనను మీడియా కు పంపినారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలతో విసిగి, కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించక పోవటంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. మండల కాంగ్రెస్‌లో అధిపత్య పోరు, పార్టీలో సమన్వయ లోపం తో సామాన్య కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగరేణి మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా అనేక అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తెచ్చిన మండల నాయకత్వం కార్యక్రమాలకు ఆహ్వానించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో వర్గ విభేదాలతో విసిగి కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు భవిష్యత్తు కార్యాచరణ తర్వాత ప్రకటిస్తానని తెలిపారు.

# కారేపల్లి మండలంలో రోడ్డు ప్రమాదాలు



**కారేపల్లి, మహా :** రోడ్డు ప్రమాదాలలో పలువురి వ్యక్తులకు గాయాల్కెన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. కామేపల్లి మండలం లాల్యతండాకు చెందిన లావుడ్యా గణేష్, భూక్యా వీరబాబులు కోటమైసమ్మ తల్లి జాతరకు మోటర్రై సైకిల్‌పై వెళ్ళి తిరిగి వస్తుండగా గాంధీపురం రైల్వే గేటు వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి క్రిందపడిరది. దీంతో ఇరువురికి గాయాల్కెనాయి. వారిని 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. కారేపల్లి చర్చి కాలనీ సమీపంలో ఆటో, కారు ఢీ కొన్న ప్రమాదంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న మహిళ కుసుమనూరి కాంతమ్మ కు తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి గాయాల్కెనాయి.

# రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉండాలి



**చింతకాని, మహా:** స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో మండల బిజెపి ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కొండ గోపి మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని సూచించారు దీనికోసం బిజెపి పార్టీ నాయకుల సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, కృష్ణా,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణా య్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్, బల్లి పిచ్చరావు, దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి, వేముల ఎల్లయ్య పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..



**మణుగూరు, మహా :** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు లో జరిగిన పినపాక నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి హడాక్ కమిటీ సభ్యుడు వట్టం నారాయణ దొర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో టీడీపీ తన బలాన్ని చాటుకోవాలని, ఇప్పటి నుండే కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో వీలైనన్ని చోట్ల పోటీ చేసి విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. అన్ని మండలాల్లో వీలైనన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిఎన్.టియుసి యూనియన్ అధ్యక్షులు కనకమెడల హరి ప్రసాద్, మణుగూరు నాయకులు మద్దెల భద్రయ్య, అశ్వాపురం మండల నాయకులు తుళ్లూరు ప్రకాష్, బూర్గంపాడు మండల నాయకులు జగదీశ్వరరావు, మణుగూరు మండల నాయకులు, కరకగూడెం మండల నాయకులు కమలాకర్, పినపాక మండల నాయకులు తోట వెంకటేశ్వర్లు, గల్లా నాగభూషణం, కాకర్ల సత్యనారాయణ, పాయం లక్ష్మీనారాయణ, మణుగూరు టౌన్ అధ్యక్షులు ఎలమటి పూర్ణ, టీడీపీ మహిళా నాయకురాలు కరీమునిషా బేగం, వాసు రామకృష్ణ, మిడిదొడ్ల వెంకటేశ్వర్లు, రామ్ ఎల్లయ్య, శ్రీను, రాధారపు నరేష్, కమ్మ వెంకటేశ్వర్లు, సిహెచ్. ప్రవీణ్, బోళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



**తిరుమలాయపాలెం, మహా:** మండల కేంద్రమైన తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఆయుధపూజను శుక్రవారం దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం..




**మణుగూరు, మహా :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మణుగూరు మాల మహానాడు మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 233 ఎంపీటీసీ స్థానాల్లో కేవలం 5 స్థానాలను మాత్రమే ఎస్సీలకు కేటాయించడం రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నట్టేనా అని ప్రశ్నించారు. జడ్పిటిసి విషయంలో కూడా జిల్లాలో కేవలం ఒకే ఒక స్థానాన్ని ఎస్సీలకు కేటాయించడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు మండలంలో ఎస్సీ జనాభా 25 వేలకు పైగా ఉన్నప్పటికీ రొటేషన్ సిస్టంలో ఈసారి ఎస్సీలకు రావలసిన జడ్పిటిసి స్థానాన్ని మళ్లీ ఎస్టీలకు కేటాయించారని విమర్శించారు. ఇది తీవ్రమైన అన్యాయమని, మాల మహానాడు తరపున దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని పునర్విమర్శించి, అవసరమైతే రిజర్వేషన్లను రద్దు చేసి, జనాభా ఎక్కువగా ఉన్న దళితులకు సరిపడ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, అధ్యక్ష కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేర్పుల సురేష్, ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో.. అంబరాన్నంటిన దసరా సంబరాలు

### మణుగూరు సింగరేణి ఏరియా జిఎం దుర్గం రామచందర్

**మణుగూరు, మహా:** దసరా ఉత్సవాలు సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో అంబరాన్నంటాయి. గురువారం రాత్రి ఏరియాలోని పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. మొదట వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శమి పూజలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, సుమతి దంపతులు అనంతరం భద్రాద్రి స్టేడియంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేడియంలో సింగరేణి ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఉచిత టీ, బిస్కెట్ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేడుకలను ఉద్దేశించి జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ, విజయదశమి ఉత్సవాలను ఈ స్థాయిలో ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఉద్యోగి తమ వేతనాల నుండి 200 రూపాయల నిధులు సమకూర్చడం విశేషమని, విరాళాలు అందించిన అన్ని కార్మిక సంఘాలు, అధికారుల సంఘం సిఎంఓఎఐ, ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పాదన రంగంలో ప్రతీ ఏడాది అభివృద్ధి చెందుతుండటం గర్వకారణమని అన్నారు. రాష్ట్ర స్థాయి కళాకారులు, స్థానిక కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, బాణాసంచా విన్యాసాలు, రామలీలా (రావణ దహనం) కార్యక్రమాలు వీక్షించేందుకు తరలి వచ్చిన ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్రీనివాస చారి, సేవ అధ్యక్షురాలు సుమతి, ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్ర రావు, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి డి వెంకట రామారావు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు, సిఎంఓఎఐ జనరల్ సెక్రటరీ వి మధన్ నాయక్, డిజిఎం (సివిల్) జి శివ ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్, డివై ఎస్ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ రావు, వి రామేశ్వర రావు, డి నరేశ్, సంక్షేమ అధికారి సాయి శ్వేత, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ వి వెంకట రత్నం, ఐఎఫ్‌టియు బ్రాంచ్ సెక్రటరీ ఎస్ డి నాసర్ పాషా, బిఎంఎస్ నాయకులు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకిర్, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.